గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

జి.మాడుగుల: గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలం భీరం సచివాలయం పరిధిలో గుదలంవీధి, అనర్బ, తాడివీధి, భీరం, సలమరంగి, భీరం కొత్తవీధి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 345 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మన్య ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. శివారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మరలా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని ఆమె కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండం నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ ఎల్.కళ్యాణం, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, వైస్ సర్పంచ్ జి.లక్ష్మి, నాయకులు చినబాబుఆచారి, కె.మత్స్యరాజు, బి.రాజుపడాల్, విజయకుమారి, ఈశ్వరరావు, సర్పంచ్ రాంబాబు, కన్వీనర్‌లు నారాయణ, వెంకటరమణ, వెంకటరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



భీరంలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



సూరంపాలెంలో గ్రామస్తులతో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులు

గడప గడపకు సంక్షేమ ఫలాలు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

గంగవరం: గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సూరంపాలెం సర్పంచ్ బల్లెం శివదొర ఆధ్వర్యంలో కొత్తాడ గ్రామ సచివాలయం సూరంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సూరంపాలెం, రాజుపేటలొద్ది, వేమనాపల్లి, దోనెలపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడగపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 320 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ గిరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డిదేనన్నారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యాన్ని, నాణ్యమైన విద్యను అందించనున్నట్టు తెలిపారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, వైస్ ఎంపీపీలు కుంజం గంగాదేవి, కె.రామతులసి, ఎంపీటీసీ సభ్యులు కుంజం పద్మావతి, కనకలక్ష్మి, వెంకటలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ సిద్ధార్థ, పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శులు ఏడుకొండలు, దిండి బాబి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మాగంటి శ్రీను, సర్పంచ్‌లు లీలావతి, సుబ్బలక్ష్మి , కామరాజు, మరిడమ్మ,, రామలక్ష్మి, పార్వతి, రమణమ్మ , లక్ష్మి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పావని, మండల పార్టీ మండల ఇన్‌చార్జి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగు నివారణ మందులు పంపిణీ



రైతులకు పురుగు నివారణ మందులు అందజేస్తున్న ఉదయ్‌కిరణ్

కూనవరం: కొండ్రాజుపేట సచివాలయం పరిధిలో మిర్చి రైతులకు పురుగు నివారణ మందులను హార్టీకల్చర్ సహాయకుడు ఎం.ఉదయ్‌కిరణ్ మంగళవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మిర్చి రైతులు ఎదుర్కొంటున్న నల్లతామర పురుగు నివారణకు మందును అందజేస్తున్నట్టు చెప్పారు. ఒక ఎకరానికి కిలో బవేరియా బస్సైన, కిలో వెట్టిసిలీయం, రెండు కిలోల బెల్లం, రెండు కిలోల శనగపిండి కలిపి 200 లీటర్ల నీటిలో ఐదురోజుల పాటు నిల్వచేసి ఆరవ రోజు పొలంలో పిచికారీ చేయాలని సూచించారు. దీంతో నల్లతామర పురుగును నివారించవచ్చన్నారు. ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచ్ కట్టం లక్ష్మి, రైతులు శ్రీను, శ్రీరామ్మూర్తి, మంగమ్మ, దుర్గ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మల్లవరంలో 'గడప గడపకు'

కొయ్యూరు: గదబపాలెం పంచాయతీ మల్లవరంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి హాజరవుతారని, పార్టీ ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు అభినందనలు



ఉత్తమ ప్రతిభచాటిన విద్యార్థులు

అడ్డతీగల: కాకినాడలో స్వామి ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఫుట్‌బాల్ టోర్నీలో మండల కేంద్రంలోని హోసన్నా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ ధనరాజు తెలిపారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్–14 ఫుట్‌బాల్ టీమ్‌లో స్థానం దక్కించుకున్నట్టు తెలిపారు. ఆయా విద్యార్థులను పలువురు అభినందించారు.

గ్రామాల్లో గృహ సారథుల ఎంపిక

డుంబ్రిగుడ: మండలంలోని 18 పంచాయతీల్లో గృహ సారథుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్టు ఎంపీపీ బాక ఈశ్వరి, మండల కన్వీనర్ గణపతి చెప్పారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎంపిక వేగవంతం చేసి, త్వరితగతిన అందజేయాలని నాయకులకు సూచించినట్ట చెప్పారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శ్రీనివాస్

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ కునుకూరులో ఏపీఎం శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘ మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళలు సంఘాలుగా ఏర్పాటుచేసుకొని, బ్యాంకు నుంచి రుణాల పొందవచ్చన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. పొదుపు సంఘాల ద్వారా కలిగే ఉపయోగాలను వివరించారు. సీసీలు నాగేశ్వరరావు, గాంధీ ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు



గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: కొర్రాయి పంచాయతీ చిన్న అంజోడ గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మంగళవారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్‌లు నాగేశ్వరరావు, కొములు, నాయకులు కృష్ణారావు, సింహాచలం,గణపతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక

గూడెంకొత్తవీధి: మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఎంపీడీవో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. మండలంలో నక్కలబంద, కొత్త అద్దరవీధి, చెక్కలమద్ది, కిన్నెర వీధి గ్రామాల్లో ఐటీడీఏ ద్వారా మంజూరైన నీటి పథకాలకు నిధులు మంజూరయ్యాయని, త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. పాడైన బోరులకు సత్వరమే మరమ్మతు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యేలా సచివాలయ పోలీసులు, వెల్ఫేర్ సహాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈవో చంద్రశేఖరరావు, ఈవోపీఆర్డీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి



పార్టీ నాయకులతో సమావేశమైన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: పార్టీ శ్రేణులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పర్యటించి, స్థానిక సమస్యలు తెలుసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని సూచించారు. పార్టీ మరింత బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2 నుంచి సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా అరకు సంతబయలులో అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు ఫిబ్రవరి 2న , 3న పెదబయలులో, 4న హుకుంపేటలో, 5న అనంతగిరిలో, 6న ముంచంగిపుట్టులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలన్నారు. మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, నాయకులు రఘునాథ్, బాబురావు, సుంద్ర, రమేష్, యాసిన్, రామరావు, సింహచలం, నాగేశ్వరరావు, భీమరాజు, సత్యానందం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సత్కారం



ఎంపీడీవో ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

గూడెంకొత్తవీధి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తున్న ఎంపీడీఓ ఉమామహేశ్వరరావును మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించింది. ఈ మేరకు కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులమీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, సర్పంచ్‌లు కృష్ణవంశీ, ఉప సర్పంచ్ జ్జిబాబు, ఏఎంసీ డైరెక్టర్ త్రిమూర్తి, నాయకుడు అరుణ్‌కుమార్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



బంగారుబందలు గ్రామంలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: మండలంలోని చింతలపూడి పంచాయతీ బంగారుబందలు గ్రామ సమీపంలోని కొండవాగుపై వంతెన నిర్మాణానికి మంగళవారం ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. గ్రామంలో సుమారు రూ.50లక్షల నిధులతో నిర్మిస్తున్న ఈ వంతెనకు సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ అధ్యక్షతన ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యులు వీరమళ్ల సుబ్బలక్ష్మి తదితరులు భూమిపూజ చేశారు. ఈ వంతెన నిర్మాణం వలన చింతలపూడి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు మండల కేంద్రమైన వై.రామవరం సమీపంలో చేరడానికి మార్గం ఏర్పడుతుందని ఎంపీపీ అన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులు కనకరాజు, త్రిమూర్తులు, భారతి బాబు, బాబ్జి, నూకరాజు, అబ్బాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జి.మాడుగుల: వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలు, గురుకులం, ఏకలవ్య పాఠశాలల్లో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీహెచ్‌ఈవో ప్రకాష్, హెవీలు రత్నం, మేనక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

చింతపల్లి: విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లంబసింగి పీహెచ్‌సీ వైద్యాధికారి నీరజ అన్నారు. జాజులపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆమె మాట్లాడుతూ అనారోగ్యమైతే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు. వివిధ రకాల వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్‌వీ బాలయ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి చేయూత

ముంచంగిపుట్టు: అగ్ని ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని సుజనకోట పంచాయతీ కేంద్రంలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ సంఘటనలో మండి బాపన్న, వెంగడ సుందరరావు ఇళ్లు దగ్ధమవడం, ఇంటి పైకప్పుపై చెట్టుకొమ్మ పడడంతో తీవ్ర నష్టం జరిగింది. ఈ విషయాన్ని స్థానిన నాయకులు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పాల్గుణ తన సొంత సొమ్ముతో ఇంటి పైకప్పు రేకులు సమకూర్చి నేతలకు అందజేశారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, నేతలు బాధితులను కలిసి ఇంటిపై కప్పు రేకులు, సామగ్రిని పంపిణీ చేశారు. నాయకులు మల్లికార్జున్ మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిరంతరం ప్రభుత్వం ఉంటుందన్నారు. అగ్ని ప్రమాదం వల్ల ఇళ్లు దగ్ధమైన బాధితులకు ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నేతలు తిరుపతిరావు, దామోదరం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద బాధితుడు బాపన్నకు ఇంటి పైకప్పు రేకులు పంపిణీ చేస్తున్న నేతలు

ఉన్నత విద్య అభ్యసించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ జి.డి.బాబు

అరకులోయ రూరల్: పద్మాపురం పంచాయతీ యండపల్లివలస కేజీబీవీలో మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మీ కోసం మీ పోలీసు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకులోయ సీఐ జి.డి.బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. మూఢనమ్మకాలు విడనాడాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

రాజవొమ్మంగి: బడదనాంపల్లిలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ముప్వల కృష్ణను మంగళవారం ఘన సన్మానించారు. సబ్ పోస్టాఫీసు ఆవరణలో జరిగిన కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ (పీఎంజీ) కల్నల్ వి.రాములు వీక్షించారు. పెద్దాపురం సబ్ డివిజన్ ఐపీఓ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టాఫీసెస్) ఎల్.నాయుడు మాట్లాడుతూ కృష్ణ నిస్వార్థ సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా కృష్ణ దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు. స్వామి, ప్రసాద్, వీర్రాజు, సీతారామరాజు, రమణ, అప్పలకొండ, సుబ్బరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టరు కృష్ణ దంపతులను సత్కరిస్తున్న అధికారులు

ముగిసిన క్రికెట్ టోర్నీ

చింతూరు: స్థానిక క్రికెట్ మైదానంలో రెండు నెలల పాటు నిర్వహించిన జూపల్లి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2లో చింతూరు మండలానికి చెందిన కుమ్మూరు జట్టు విజేతగా నిలిచింది. జూపల్లి లక్ష్మి, ఏసుదాసుల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డోర్నకల్ సీఐ జూపల్లి వెంకటరత్నం ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన 80 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో మంగళవారం జరిగిన ఫైనల్‌లో కుమ్మూరు జట్టు చింతూరుకు చెందిన బ్లూస్టార్ జట్టుపై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కుమ్మూరు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 122 పరుగులు చేయగా 123 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బ్లూస్టార్ జట్టు 14 ఓవర్లలో 89 పరుగులకు ఆలౌటయ్యింది. విజేతలకు చింతూరు ఏఎస్పీ మహేశ్వరరెడ్డి నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తును సుగమం చేసుకోవాలని, గ్రామీణ స్థాయిలో ప్రతిభ కనబరచడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశముందన్నారు. ఎస్‌ఐ యాదగిరి, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, బైసిల్, గణేష్, ప్రదీప్, రియాజ్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతి అందచేస్తున్న ఏఎస్పీ మహేశ్వరరెడ్డి, సీఐ వెంకటరత్నం తదితరులు

తక్షణ వైద్యంతో ఉపశమనం



కడుపునొప్పితో బాధపడుతున్న వ్యక్తికి చికిత్స చేస్తున్న వైద్యుడు భాస్కర్

అడ్డతీగల: నాలుగు రోజులుగా క్రమంగా పొట్ట ఉబ్బి మూత్ర విసర్జన కూడా కష్టతరమై అపసోపాలు పడుతున్న వ్యక్తికి ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యులు భాస్కర్ చికిత్స చేసి ఉపశమనాన్ని కలిగించారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గంగవరం మండలం జడేరుకి చెందిన గోపిశెట్టి వీర్రాజు గత నాలుగురోజులుగా మూత్ర విసర్జన కష్టమై పొట్ట భాగం విపరీతంగా వాచిపోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతుండంతో స్థానికుల సూచన మేరకు మంగళవారం అడ్డతీగల మండలం ఎల్లవరం పీహెచ్‌సీకి చికిత్స కోసం వెళ్లాడు. వైద్యాధికారి భాస్కర్ అతని పరిస్థితిని గమనించి పరీక్షించిన అనంతరం చికిత్స అందించి కడుపులోని వ్యర్థాలను బయటకు తీసివేశారు. దీంతో పొట్ట ఉబ్బరం తగ్గి క్రమేపి సాధారణ స్థితిలోనికి వచ్చింది. తన బాధను తగ్గించేలా చికిత్సచేసి ఉపశమనాన్ని కలిగించిన వైద్యులు భాస్కర్ ఇతర వైద్య సిబ్బందికి పేషెంట్ వీర్రాజు కృతజ్ఞతలు తెలిపాడు.

3న చినార్కూరులో 'గడప గడపకు'

కూనవరం: చినార్కూరు సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ తెలిపారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడి పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.సర్పంచ్ అభిరామ్ , మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, మండల పార్టీ కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు,ఉ ప సర్పంచ్ మంగ, శ్రీను, కన్నయ్య,రాజమ్మ, కనకదుర్గ, నాగయ్య ఉరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు బకాయిలు చెల్లించాలి

గూడెంకొత్తవీధి/ముంచంగిపుట్టు: కాఫీ రైతులకు ప్రోత్సహంగా చెల్లించే బకాయి నిధులను ఐటీడీఏ చెల్లించాలని గిరిజన సంఘం నాయకులు సత్యనారాయణ, పృథ్వీరాజ్ తదితరులు కోరారు. జీకే వీధి, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో కాఫీ రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాఫీ రైతులను ప్రోత్సహించేందుకు వీలుగా వివిధ దశల్లో చెల్లించాల్సిన ప్రోత్సాహక నిధులు అందజేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రామరాజు, నానిబాబు, నారాయణ, శ్రీను, గాసిరాందొర తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. కొయ్యూరు, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాలకు చెందిన జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో సంఘం అధ్యక్షుడిగా దేశెట్టి సతీష్, ప్రధాన కార్యదర్శిగా పద్మరాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జైతు రాజులమ్మ, చింతపల్లి, జీకేవీధి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు రవి, లక్ష్మణ్ తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు: ఏజెన్సీలోని పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సురేంద్ర, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.నర్సయ్య చెప్పారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం చేపడుతున్న దీక్షలను భగ్నం చేయడంపై విద్యా సంస్థల బంద్ చేపడుతున్నట్టు చెప్పారు. విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాయకులు గంగమ్మ, ధనలక్ష్మి, డొంబు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ముంచంగిపుట్టు: కుష్టువ్యాధిపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని కిలగాడ వైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని కిలగాడ పీహెచ్‌సీలో మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడారు. కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తూ వ్యాధి బారిన పడకుండా చైతన్య పరుస్తామంటూ వైద్య సిబ్బంది ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ముందస్తుగానే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం సకాలంలో అందించవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. సకాలంలో చికిత్స చేయడం వల్ల కుష్టు వ్యాధి నయమవుతుందని, వైకల్యాన్ని సైతం నివారించవచ్చన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి కె.సుబ్రహ్మణ్యం, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంపీహెచ్ఏలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కిలగాడ వైద్య సిబ్బంది



దుప్పులపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అడ్డతీగల: కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని దుప్పులపాలెం వైద్యాధికారి షమా అన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం దుప్పులపాలెంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపడుతున్నామన్నారు. దుప్పులపాలెంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి రోజు అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. వైద్యాధికారి స్పందన, సీహెచ్‌ఓ ఆర్.పోశమ్మ, హెచ్‌వి పద్మ, ఎంఎల్‌హెచ్‌పి బి.అనూష, హెల్త్‌అసిస్టెంట్‌లు ఎస్.మురళీధర్‌రెడ్డి, జి.శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.